"వదినా! వదినా!" అంటూ సరిత పిలిచింది.

"ఏమిటమ్మా?" సరోజ అడిగింది.

సరిత సమాధానం చెప్పలేదు. ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తోంది. ఆమెలో తెలీని ఆందోళన ఏదో చోటుచేసుకుంది.


అది గమనించిన సరోజ - "ఏమిటమ్మా? ఏమైంది?"

ఈసారి సరిత పెదవులు చెప్పుకోలేనంతగా వణుకుతున్నాయి. ఆమె ముఖంలో ఏదో తప్పు జరిగిందన్నట్లు కనిపిస్తోంది.

"వదినా! ఎలా చెప్పాలో అర్థం కావటంలేదు!' ' సరిత.

"అసలేం జరిగిందమ్మా?" ఈసారి సరోజ లాలనగా అడిగింది.

"వదినా ... నాకు నెలసరి అయి నెలా ఇరవై



# వర్షించిన రాత్రి

మంత్రవాది

రోజులైపోయింది. ఎందుకో భయంగా ఉంది!'

"పిచ్చిపిల్లా! ఈమాత్రం దానికే అంత ఖంగారా! ఒక్కోసారి అలాగే జరుగుతుంది. పిచ్చి పిచ్చి ఆలోచనలు పెట్టుకోకు!" సమాధానపరిచింది సరోజ.

"అదికాదొదినా! అసలేం జరిగిందంటే ..." మళ్లీ చెప్పడం ఆపింది సరిత.

"ఊఁ, ఏం జరిగిందో చెప్పమ్మా!"

"దీక్షితులూ, నేనూ మనసారా ప్రేమించుకున్నాం. కులాలు వేరైనా సమాజానికి ఎదురు నిలిచి పెళ్లి చేసుకోవాలనుకున్నాం. అలా మేం ఇద్దరం బాగా దగ్గరయిపోయాం. అనుకోకుండా ఓ రోజు బీచ్ నుంచి ఇంటికొస్తున్నాం. టైమ్ ఏడుగంటలౌతుంది. హోరున వాన కుమ్మరిస్తోంది. అయినా అలా తడుసుకుంటూనే వచ్చేశాం. అలా నన్ను చూస్తే నాన్నగారు కోప్పడతారని దీక్షితులు రూమ్ కెళ్లి బట్టలు ఆరిపోయిం తర్వాత రావచ్చని అనుకున్నా. వర్షం కురుస్తూనే ఉంది. ఆకాశం విపరీతంగా మెరుస్తోంది. అంతలో కరెంటు పోయింది. ఎక్కడో పిడుగు పడిన భయంకరమైన శబ్దం! భయంతో దీక్షితుల్ని చుట్టుకుపోయాను. అంతే! క్షణం పాటు ఏం జరుగుతోందో తెలీలేదు. అంతా అయోమయంగా అయిపోయింది. నాలోని అణువణువూ కంపించిపోయింది. ఎందుకో ఆ క్షణంలో నా గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. అతను ఏం చేస్తున్నా అడ్డుచెప్పలేకపోయాను. అలా అనుకోకుండా తప్పు జరిగిపోయింది. ఇది కేవలం దీక్షితులు తప్పని చెప్పలేను. కారణం నేను అడ్డు చెప్పకపోవడం. నన్ను చూసి అతను సంజాయిషీ ఇస్తున్నవాడిలా తల దించుకుని 'సారీ' అన్నాడు. పెళ్లికాకుండా అలా జరిగినందుకు చాలా బాధపడపోయాడు!" సరిత కళ్లలోనీళ్లు జలజలా రాలిపోతున్నాయి. ఆమె ముఖం పాలిపోయింది.

"వదినా! ఇంత సిగ్గువిడిచి నీతో చెప్పినందుకు నన్ను క్షమించు!" అంటూ సరోజ భుజంమీద వాలిపోయింది.

'ఊర్కో సరితా! ఇప్పుడేమైందని? ఎలాగూ మీరిద్దరూ పెళ్లిచేసుకుంటారు కాబట్టి ఏ సమస్యా ఉండదు! ఎటొచ్చీ మీ నాన్నగారు...అయినా పరవాలేదు. మనిషి కఠినంగా కనిపించినా, మనసు వెన్న.

ముందు నువ్వు అతన్ని కలిసి విషయం విపులం గాచెప్పు! తొందరగా మీరు పెళ్ళి చేసుకోవడమే దీనికి మార్గం!' అంటూ సమాధానపరిచింది.

✸ ✸ ✸

దీక్షితులు, సరిత రిజిస్ట్రార్ సమక్షంలో దంపతులయ్యారు. అతని మిత్రులు, ఆమె మిత్రురాళ్ళు కాంప్లిమెంట్స్ ఇచ్చి వెళ్ళిపోయారు.

దీక్షితులు పెళ్లిచేసుకున్నాడే కానీ, అతని మనసులో ఏదో వెలితి, ఆందోళన, భయం. అతని మస్తిష్కం ఆలోచనలతో వేడెక్కిపోతోంది.

"ఏమిటి, దీక్షిత్! అలా ఉన్నావు?"

సరిత ప్రశ్నకి ఆలోచనల్లోంచి తేరుకుంటూ- 'ఏం లేదు సరితా, ఇప్పుడు మనిద్దరం దంపతులం అయ్యాం. నువ్వు మీవాళ్లని కాదనుకుని వచ్చేశావు. కానీ నేను మాత్రం మావాళ్లకి అన్యాయం చెయ్య లేను. అందుకే మన ఇద్దరికీ పెళ్లికానట్టు కొంత కాలం నటించాలి. నాకు తెలుసున్నవాళ్లున్నారు విశాఖలో. వాళ్లింట్లో కొన్నాళ్లపాటు నువ్వుండాలి. తరువాత మనిద్దరం హాయిగా ఉండొచ్చు!'

సరితకి అతని మాటలు వింటుంటే వేప చిగు ళ్లు నమిలినట్టనిపించింది. కోపం తన్నుకుంటూ ఎగసిపడింది.

"ఏం, ఎందుకనీ? అంత పిరికితనంతో పెళ్లి చేసుకోవడం దేనికి?"

"చూడు సరితా! నువ్వు నన్ను అర్థం చేసుకో డానికి ప్రయత్నించు. నా పరిస్థితి గురించి కొంచెం ఆలోచించు!"

"ఏమిటి ఆలోచించేది? పెళ్లి చేసుకోవాలను కున్నాం, చేసుకున్నాం! హాయిగా ఉండాలను కోవడం తప్పా? అయినా ఇంకెవరి గురించి ఆలోచించాలి?"

సరిత ఇంతకు మునుపెప్పుడూ అలా మాట్లా డి ఎరుగదు. దీక్షితులు ఆమెవైపు చాలా ఆశ్చర్యం గా చూశాడు. అతనికి కోపం కట్టలుతెంచుకు వస్తు న్నా తమాయించుకుంటూ - "సరితా! ఇది నా నిర్ణయం! అర్థం చేసుకోగలిగితే సంతోషిస్తాను?"

"అప్పుడైతే నన్నెందుకు ప్రేమించావ్? ధైర్యం లేనివాడివి పెళ్లెందుకు చేసుకున్నావ్? ధైర్యం లేదని ఆ రోజే చెప్పుంటే నా దారి నేను చూసుకునేదాన్ని!'

ఛెళ్లున శబ్దం వచ్చింది సరిత చెంపవైపునుంచి.

సరిత కళ్లలో నీళ్లు సుడిగుండాల్లా తిరుగుతు న్నాయి. దీక్షితులు కళ్లు ఎర్రబారాయి.

"సరితా! నా సహనాన్ని పరీక్షిస్తున్నావు! నీకేం, నువ్వు అన్నిటికీ అతీతురాలివి! నీకున్నది ఓ అన్న య్య. నీ తరువాత ఆడపిల్లలు లేరు కాబట్టి నా బాధ నీకు అర్థం కాదు! కానీ, నాకు అలా కాదే... ఇద్దరు చెల్లెళ్ళు. నేనిలా పెళ్లి చేసుకున్నానని తెలిస్తే నా చెల్లెళ్ల పరిస్థితి ఏం కావాలి? వాళ్ల పెళ్లి కావా లంటే నేను ఇప్పుడు పెళ్లిచేసుకోకూడదు. కానీ ఇప్పుడిలా జరక్కపోతే రేపు నీ పరిస్థితి చాలా అయో మయంగా ఉంటుంది. నీ పరిస్థితిని అర్థం చేసుకు న్నందుకు నాకు చాలా బిరుదులిచ్చావ్! కొన్నాళ్లు ఇలా నేను చెప్పినట్టు నాతో సహకరిస్తే నా చెల్లెళ్ల పెళ్లిళ్లు అయిపోతాయి. అందుకే నేను చెప్పిందానికి కట్టుబడి ఉండమన్నాను. నా వాళ్లంతా నన్ను కులం భ్రష్టుపట్టించాడన్నా నాకు బాధ లేదు. కానీ, నా మూలంగా ఆడపిల్లల పెళ్లిళ్లు ఆగిపోకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాను. అంతేకానీ, నిన్నేదో చేద్దామనీ కాదు, నిన్ను మభ్యపెట్టాలనీ కాదు! అందుకే ఈ నిర్ణయం నీకే వదిలేశాను. ఆలోచిం చుకో!" అంటూ రెండడుగులు ముందుకు వేశాడు.

అతని కాళ్లని రెండు చేతులు గట్టిగా పట్టుకున్నాయి.

"సారీ, దీక్షిత్! అయామ్ సో సారీ!" మన్నింపు కోరింది.

"లే, సరితా! లే!" అంటూ ఆమెను అక్కున చేర్చుకున్నాడు.

మరోసారి ఆ రాత్రి ఆమెకి వర్షించిన రాత్రి అయింది. Ⓟ

# అతి బరువైన యువతి







**1992లో** అత్యంత బరువుగల యువతిగా ప్రపంచరికార్డుని స్థాపించింది రోజాలిబ్రాడీ ఫోర్డ్. ఆమె బరువు 1050 పౌనులు. 10 ఏళ్లపాటు ఈమె బరువు వల్ల ఇల్లు కదలల్లేదు, కారులో పట్టదు కాబట్టి. కానీ చివరికి బరువు తగ్గాలన్న పట్టుదలతో డైటింగ్ చేసి 736 పౌన్లకి తగ్గింది - రెండేళ్లలో 1994కల్లా. ఆమె టార్గెట్ 175 పౌన్లకి తగ్గటం. పెన్సిల్వేనియా రాష్ట్రంలోని లిబర్టి యూనివర్సిటీ నుంచి సైకాలజీలో డిగ్రీ తీసుకున్న ఈమె రోజుకి 15000 కాలరీల శక్తినిచ్చే భోజనాన్ని తింటూండేది. ఇప్పుడు 1200 కేలరీల శక్తి నిచ్చే భోజనం మాత్రమే తీసుకుంటోంది. 'బరువు తగ్గడం వల్ల ఓ నష్టం ఉంది. గిన్నిస్ బుక్‌లోంచి నా పేరు కొట్టేశారు' అంటుంది రోజాలి.

- పృథ్వీరాజ్